
# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 22 మార్చి, 2026 | పేజీలు : 06


## ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో విషాద ఘటనకు గురైన కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అండగా నిలిచారు. నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ రంగంపేట కి చెందిన జన్ను మల్లయ్య కొద్ది నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్,డివిజన్ అధ్యక్షులు సంగీత్,డీఈ సాంబారెడ్డి,ఏడీఈ ఇంద్ర సేన రెడ్డి నాయకులు సదానందం,క్రాంతి ఉన్నారు.

# రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ




**ప్రజాపక్షం/వరంగల్:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బినగర్, మట్టేవాడ (పోతన నగర్), ఖిలా వరంగల్ ఈద్గాల్లో ముస్లిం సోదరులతో శనివారం కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ సోదరభావం, దాతృత్వం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### తీగల సాగర్ చెరువులో
## మురికి నీటి విషంతో చేపల మృతి




**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** పటాన్‌చెరు జిహెచ్ఎంసి పరిధిలోని తీగల సాగర్ చెరువుతో విషాదం నెలకొంది చెరువులోని చేపలు ఆకస్మికంగా మరణించడంతో మత్స్యకారులకు భారీ నష్టం వాటిల్లింది సుమారు రూ. 5 లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగి ఉంటుందని చెరువు నిర్వాహకులు పెద్దబోయిన ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేసారు. చెరువు పరిసరాల్లో ఉన్న భ్రమరాంబిక కాలనీ విఎస్ ఆర్ హోమ్స్ ఎల్లంకి కాలేజీ ,నుండ వస్తున్న మురికి నీలు (డ్రైనేజ్ )నేరుగా చెరువులోకి చేరడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని బాదితుడు ఆరోపిస్తున్నారు. పెద్ద బోయిన ప్రసాద్ తెలిపిన ప్రకారం గతంలో బిజెపి నాయకులు ఎడ్ల రమేష్ ఈ చెరువును ఆనుకుని ప్రభుత్వ భూమిలో ఒక వెంచర్ ఏర్పాటు చేశారు. ఆ వెంచర్ ,చుట్టు పక్కల కాలనీలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ మురికి నీటిని చెరువులోకి మళ్లించారు. ఈ కలుషిత నీటీ ప్రభావంతోనే చెరువులోని చేపలు ఊపిరాడక మృత్యువాత పడ్డాయి. లక్షల రూపాయాల పెట్టుబడి పెట్టి సాదుకున్న చేపలు కళ్లముందే ప్రాణాలు కోల్పవడంతో ప్రసాద్ కన్నీరు. మున్నిరయ్యారు. సంబందిత కాలనీ నిర్వాహకులు ,బాద్యులు తనకు జరిగిన రూ. 5 లక్షల నష్టాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదికారులు వెంటనే స్పందించి చెరువులోకి డ్రైనేజ్ నీరు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అభయహస్తం ఎక్కడ?



**ప్రజాపక్షం/నెక్కొండః** మహిళల చెమట డబ్బులపై స్పష్టత కోరుతున్న రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన వైఎస్సార్ అభయహస్త పథకం మహిళల ఆర్థిక భద్రతకు అండగా నిలుస్తుందని ఆశలు రేపింది. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ప్రతి మహిళల ఆర్థిక భద్రతకు అండగా నిలుస్తుందని ఆశలు రేపింది. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ సభ్యురాలు తన వయస్సు ఆధారంగా ప్రతి నెల కొంత మొత్తాన్ని చెల్లిస్తూ ఈ పాలసీలో చేరింది. భవిష్యత్తులో భద్రత, పెన్షన్ తరహా లాభాలు అందుతాయని నమ్మకంతో వేలాది మహిళలు తమ చెమట డబ్బులను ఈ పథకంలో పెట్టుబడి పెట్టారు. అయితే కాలక్రమేణా పరిస్థితులు మారాయి. రాష్ట్ర విభజన తర్వాత పాలసీ అమలుపై స్పష్టత లేకపోవడం పాలసీ గడువు ముగిసినా ప్రయోజనాలు అందకపోవడం మహిళల్లో ఆందోళనను పెంచింది. పలువురు సభ్యులు ఇప్పటికే తమ వంతు చందాలను పూర్తిగా చెల్లించగా, ఇప్పటికీ వారికి ఎలాంటి అభయహస్తం అందకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గానీ ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించలేదని మహిళలు ఆరోపిస్తున్నారు. పాలసీ కింద సేకరించిన కోట్ల రూపాయల నిధులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి? వాటి నిర్వహణ ఎలా జరుగుతోంది? లబ్ధిదారులకు ఎప్పుడు ప్రయోజనాలు అందిస్తారు? అన్న ప్రశ్నలు ఇంకా సమాధానం లేకుండా మిగిలిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు, సామాజిక వర్గాలు ఇప్పుడు ఒకే స్వరం వినిపిస్తున్నాయి. పాలసీ అమలు చేయండి..లేకపోతే మా డబ్బులు వడ్డీతో తిరిగి ఇవ్వడి! ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు, పాలసీ సంస్థలు తక్షణమే స్పందించి పూర్తి వివరాలతో ముందుకు రావాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పార్టీలు ఈ సమస్యపై తమ వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని మహిళలు కోరుతున్నారు. మహిళల చెమటతో కూడిన ప్రతి రూపాయి వెనుక ఒక కుటుంబం ఆశలు ఉన్నాయి. ఆశలు నెరవేరేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందా? లేక ఈ పథకం కూడా మరొక అసంపూర్తి హామీగానే మిగిలిపోతుందా? అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



## చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 23న నిర్వహించనున్న ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపి పిలుపునిచ్చినట్లు బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు బంగారు మహేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకునేలా ఒత్తిడి తేవడనికి ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలన్నారు.

## పంచాయతి ఉద్యోగులను తొలగించే అధికారం కొత్త సర్పంచ్‌లకు లేదు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగులను (మల్టీ పర్పస్ వర్కర్లు) తొలగించే అధికారం కొత్తగా వచ్చిన సర్పంచ్, పంచాయితి కార్యదర్శులకు లేదని పంచాయితి రాజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసారని పంచాయితి ఉద్యోగుల సంఘం, జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్లాచారి, జేఏసీ రాష్ట్ర మీడియా ఇంచార్జి, జనగామ జిల్లా కార్యదర్శి మురళి, తెలంగాణ గ్రామ పంచాయితి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వారి వెంట నాయకులు గూడూరు భాస్కర్, ప్రభాకర్, శ్రీనివాస్, మల్లేష్, బాలనర్సయ్య, రమేష్, పాషా, నాగయ్య, బాబు గౌడ్, వెంకన్న, రామచంద్రం, శ్రీశైలం, తదితరులున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి వారు 202526 సంవత్సరంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు, శాశ్వత ప్రాజెక్టులకు సంబంధించిన జిల్లా గవర్నర్ అధికారిక సందర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య సహకారంతో అవసరార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం, ఎండ తీవ్రతలతో ఇబ్బంది పడుతూ తోపుడు బండ్లపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి గొడుగులు అందజేయడం జరిగింది. అదేవిధంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో డా. శరత్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో గూడూరు గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ప్రసాద్, జోన్ చైర్మన్ చంద్రశేఖర్, బాధ్యులు కృపాకర్, సంతోష్, రాఘవరావు, విజయ్, జైపాల్‌రావు, రవీందర్, పాల్గొన్నారు.

## ప్రణవ్‌తో కోలాట మహిళ బృందం

**ప్రజాపక్షం/కమలాపూర్:** మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఒక శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ కోలాట బృందంతో ఫోటో దిగారు. కోలాట బృందం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, మహిళలతో ఆయన అన్నారు. ఈ ఫోటోతో ఫంక్షన్ కు వచ్చిన వ్యక్తులను ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఉందని తిలకించారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి





**ప్రజాపక్షం/నర్సంపేట:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపిందని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ( ఏఐఎఫ్‌డిఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మార్త నాగరాజు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిందని,అందులో కేవలం 26,674 కోట్లే 2026–27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22శాతం మాత్రమే, 2025–26 ఆర్థిక సంఘంలో 7.6శాతం కేటాయించగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22శాతం మాత్రమే నన్నారు. ఈ రెండు బడ్జెట్‌లలో వ్యత్యాసం కేవలం 0.6శాతం మాత్రమే. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ 18శాతం నిధులు కేటాయించాలని నివేదిక ఇచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ప్రసంగాల్లో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తేటతెల్లం అవుతుందన్నారు. ఈ పద్దులలో కేటాయించిన కేటాయింపుల్లో 80శాతంపై గా కేవలం జీతాలకే సరిపోతుందని మీరు అంటున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలే కానీ, విద్యామిషన్ నివేదిక అంటున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలలే కానీ ఎలా ఏర్పాటు చేస్తారన్నారు. మరో వైపు మౌలిక సదుపాయాలు లేక ప్రాథమిక పాఠశాలలు నుండి యూనివర్సిటీల వరకు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బడ్జెట్‌లో విద్యకు నామమాత్ర కేటాయింపులు చేయడం, విద్యావ్యవస్థను సమూలంగా అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి పెదవుల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, వంశీ, అజయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం వలన కార్మిక వర్గం సమ్మె చేసే హక్కును యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును వేతనాలను పెంచుకునే హక్కును కోల్పోతారని, లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దుచేయాలని ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. శనివారం నర్సంపేట మండలంలోని బాంజీపేట వద్ద ఉన్న గోదాం వద్ద కార్మికులతో కలిసి పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వస్తున్న లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఉరితాలు కానున్నాయని, కనుక దేశ కార్మిక వర్గానికి మరణ శాసనాలైనా నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వానికి ఉన్నదని, కార్మిక వర్గ ప్రయోజనాలను బహుళజాతి కంపెనీల ప్రయోజనాలకు తాకట్టు పెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రూపొందించిన రూల్స్ రద్దు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ లేబర్ కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమంటూ అసెంబ్లీ ద్వారా ఒక తీర్మానంను ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా అధ్యక్షుడు బరిగెల కుమార్, నాయకులు మారపాక సుమన్, సుధాకర్, రవి, వరుణ్, రమేష్, పైడి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారికి లక్ష మల్లెపూలతో పుష్పార్చన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు కార్యక్రమం శనివారంలో భాగంగా ఉదయం ప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపాల్సిన విశేష జపహోమార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లె పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. శనివారం నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది భాస్కరభట్ల పురుషోత్తం భవానీ దంపతులు వ్యవహించారు. సెలవుదినం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయాన్ని సందర్శించిన భక్తులకు సరిపడు ప్రసాదాలు, మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు తదితర ఏర్పాట్లు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, తదితరులు పర్యవేక్షించారు.

# హిందూ ముస్లిం భాయి భాయి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** రంజాన్ పండుగ పర్వదినం పురస్కరించుకొని, మండల కేంద్రంలో, ముస్లిం సోదరులకు, శనివారం, మండల కేంద్రంలోని, ముస్లిం సోదరులకు, మసీదు వద్ద, పలాయ్ బల్లె తీసుకొని, స్నేహపూర్వకంగా, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, ఏదునూరి వీరన్న, ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ పవిత్రమైన రోజు అని వారు అన్నారు. మన దేశంలో, మన హిందువులకు, మన పండుగలు ఎంత పవిత్రమైందో, ముస్లింలకు, రంజాన్ పండుగ, పవిత్ర పండుగ ముస్లిములు జరుపుకుంటారని, హిందూ ముస్లిం బాయ్ బాయ్ అని వారు అన్నారు. మండలంలోని, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్, ఎండి గౌస్, జానీ, ఈ సుబ్ అన్వర్, ముస్తఫా, ఇన్యాస్, భాష్మియా, జాంగిర్, జలీల్, పాల్గొన్నారు.

## 2025 ఎస్ఎస్‌సి స్పాట్ పారితోషకం వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 2025 ఏప్రిల్ నెలలో మండే ఎండలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలతో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పారితోషకం, ఆర్థిక సంవత్సరం ముగింపుకు వచ్చినా కూడా, ఇవ్వడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరైన విధానం కాదని, మరల ఇప్పుడు 2026 ఏప్రిల్ నెలలో 10వ తరగతి జవాబు పత్రాలు మూల్యాంకనంలో పాల్గొనాలంటే వారికి మనసు ఎలా వస్తుందని, ప్రభుత్వం ఆదర్శవంతంగా ఉండాల్సిందిగా, వెంటనే జవాబు పత్రాలు మూల్యాంకనం పారితోషకాన్ని విడుదల చేయలని ప్రభుత్వాన్ని బిసి టీచర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు తుమ్మ తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందకట్ల సురేష్‌లు డిమాండ్ చేశారు.

## సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం అనుభూతి పొందాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 28 మార్చి 2026 సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు వీరబ్రహ్మేంద్ర స్వామి ధ్యాన మండపం, భద్రకాళి దేవాలయం పక్కన, హనుమకొండ నందు జరుగునని, వెయ్యి సంవత్సరాలు ప్రాచీన సోమనాథ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం చేసుకొని అనుభూతి పొందాలని, అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు సంజీవ్ గురూజీ తెలిపారు. ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో సోమనాథ్ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం అనుభూతి పొందాలని, సోమనాథ్ సపర్య పూజా, ధ్యానం, సత్సంగం, ప్రసాద వితరణ, స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి డెలికేట్ మెంబర్ రమేష్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టిపిసిసి డెలికేట్ మెంబర్ నల్లొండ రమేష్ శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల అంటేనే శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట హరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టింగిలికార్, హుస్సేన్ జి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల కమిటీ అధ్యక్షునిగా జనగాం రవి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన జనగాం రవిని ఆ గ్రామ దేవాలయాల కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉగాది పర్వదిన నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని రామాలయంలో గ్రామస్తులంత హాజరై ఉగాది పంచాంగ శ్రవణంలో పాల్గొని పచ్చడి స్వీకరించారు . తర్వాత నల్ల గుంట గ్రామ దేవాలయాల అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి అధ్యక్షునిగా జనగాం రవి ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిన్ రెడ్డి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా శానం రఘు, బొజ్జం జయ, కోశాధికారిగా కాంతాల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాద రమేష్, కార్యదర్శులుగా రామగిరి శ్రీనివాస్, పెంచాల దీపక్, బూస సంతోష్, గౌరవ అధ్యక్షులు గా మండల చిన్న వెంకటరమణారెడ్డి, గౌరవ సలహాదారులుగా 14 మందిని సభ్యులుగా 30 మందిని అన్ని కులాల నుండి తీసుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు జనగాం రవి మాట్లాడుతూ గ్రామస్తులు పెట్టిన బాధ్యతలను మేము ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎలాంటి ద్వేషాలకు పోకుండా అందరిని కలుపుకొని గ్రామ దేవాలయాల అభివృద్ధికి గ్రామస్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## 23న రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** ఈనెల 23 సోమవారం రోజున పాలంపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవస్థానం హుండీలు లెక్కింపు జరుగుతుందని దేవాలయం కార్య నిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం మరియు మహాశివరాత్రి ల జాతర సందర్భంగా వచ్చిన హుండీల ఆదాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు లెక్కింపు జరుగుతుందని సంబంధిత శాఖ అధికారులు హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో భాస్కర్ కోరారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు..భక్తి శ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలు ముస్లిం పెద్దలు శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఉపవాసాలు,ప్రార్థనలు,దానధర్మలతో నెల రోజుల పాటు నియమనిష్టలతో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నాపెద్దలు పరస్పరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మజీద్ అజీజ్ మౌలానా సాబ్, మజీద్ కమిటీ అధ్యక్షలు జహుర్, మున్వర్, అన్వర్, మైపాషా, నయీం పాషా, ఖాజామీయా,గౌసోద్దీన్, అంజద్, మస్తాన్, ఉస్మాన్, సాజీద్ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో దళితులకు అన్యాయం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని కుల వివక్ష పోరాట సంఘం జిల్లా నాయకులు మందుల యాకుబ్ ,కురంది సురేష్‌లు అన్నారు.శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ..దళిత సంక్షేమానికి కట్టుబడి ఉన్నమని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేశాయని విమర్శించారు.సాంఘిక సంక్షేమ గురుకులల్లో విద్యార్థులకు నాణ్యమైనా భోజనం అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు,అస్వస్థతలు గురై ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. గత మూడేళ్ల కాలంలో దళితులకు కేటాయించిన బడ్జెట్‌పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రజాపక్షం,/తొర్రూరు :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని ఉపవాస దీక్షద్వారా మానసిక, శారీరక పవిత్రత లభిస్తుందని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటాపురం రోడ్డుకు వెళ్లే రోడ్డులో ఈద్గాలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ముస్లింల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలరని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జాటోతు భద్రునాయక్, మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, మజీద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానాపాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శులు మహమ్మద్ యాకూబ్‌పాషా, సయ్యద్ చాంద్‌పాషా, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనొద్దీన్, కమిటీ సభ్యులు అమినుల్ ఇస్లాం, సలాంపాషా, ఎజాస్, అబ్దుల్ గని, మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ జలీల్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కాజీపేట 63వ డివిజన్‌లోని ఈద్గా మైదానం, 6వ డివిజన్ పరిధిలోని బొక్కల గడ్డ ఈద్గా మైదానాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం సహనం, దానధర్మాలు, సోదరభావానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. ముస్లిం సోదరుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రతి వర్గానికి సమాన న్యాయం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ చైర్మన్లు సిరిసిల్ల రాజయ్య, డాక్టర్ రియాజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ప్రజలంత సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సి.ఆర్ నగర్ బాంబుల గడ్డ ఈద్గా వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు ఆచరించి, నెలవంక దర్శనం అనంతరం పండుగ జరుపుకోవడం ముస్లిం సోదరుల ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. పండుగల సమయంలో అన్ని కులాలు, మతాలను సమానంగా గౌరవిస్తూ,ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. కుల,మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి లాభపడే శక్తులను ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదే విధంగా విద్యా రంగంలో మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో ఇంకా ఖాళీగా ఉన్న సీట్లను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ,ప్రతి ఒక్కరు విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, చెల్పూర్ సర్పంచ్ మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్స్, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి వెలుగు కాంతులు



**ప్రజాపక్షం /నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణం గ్రామస్తుల సహకారంతో పనులు ప్రారంభించగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ నేతృత్వంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఇటీవల కలవగా ఆలయ నిర్మాణానికి నూతనంగా నాలుగు పోల్స్ ను ఉన్నత అధికారులతో మాట్లాడి ఆలయ నిర్మాణానికి సుమారుగా 200 మీటర్ల పొడవు నాలుగు పోల్స్,కరెంట్ లైన్ అందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ కోంగంటి తిరుపతి తెలియజేస్తూ,మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నాటి సమస్యకు ఈరోజు మన గ్రామ వెలుగులో ఉంటుందని స్థల వివాదంలో రైతులకు ఆలయానికి ఎలాంటి నష్టం జరగకుండా న్యాయం చేస్తామని,గ్రామ దేవత ప్రజలందరినీ చల్లగా దీవించాలని కోరుకుంటున్నానని ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని మరింత సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుకుందామని గ్రామ ప్రజలను,భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,విద్యుత్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## షహిద్ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్థంతి



**ప్రజాపక్షం/ములుగు:** ఆర్‌సిఎస్, పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో షహీద్ భగత్‌సింగ్ 95వ వర్థంతి కరపత్రం శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్, పిడిఎస్‌యూ జిల్లా నాయకులు మండల ప్రదీప్, పడకంటి భరత్, మండల కృష్ణకాంత్, బైరి యశ్వంత్, కొలిపాక :పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్ మాట్లాడుతూ షహిద్ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల అమరత్వాన్ని ఎత్తిపడుతూ మార్చి 23వ తేదీన పల్లె పల్లెనా, పట్టణాల్లో సామ్రాజ్యవాద అధర్మం యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ సభలు సమావేశాలు జరుపుకోవాలని కోరారు. భారతదేశ విముక్తి కోసం నవయవ్వన ప్రాయంలో ఉరికొయ్యలు ముద్దాడిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాలను ఎలుగెత్తి చాటాలని, రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 23న సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలను నిరసిస్తూ ఏఐఎఫ్‌టియూ, ఆర్‌సిఎస్, పిఓడబ్ల్యూ, పిడిఎస్‌యూ, అరుణోదయ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు మండలంలోని పలుగ్రామాలలో పవిత్ర రంజాన్ పర్విదన వేడుకలు ఘనంగా నిర్వహించగా మండలకేంద్రం శివారులోని దర్గా వద్ద జమామజీద్ ఈద్గలో మస్లీం సోదరులు ఎంతో భక్తినిబద్ధతో ఉపావాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక విలువలు పెంపొందే విధంగా శాంతి,సౌహార్ద్రత,సహనం,పరస్పర గౌరవాన్ని పెపొందించే విధంగా ఈపవిత్ర రంజాన్ పండుగను సమాజంలోని వర్గభేధాలు లేకుండా ఐక్యత అనురాగాలతో ఆలింగనం చేసుకొని అలైబలై తీసుకొని అల్లాహ్ కృప ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొని ప్రజలందరూ ఆయురారోగ్యంగా,ఆనందంగా జీవించాలని కోరుకోవడం జరిగింది.కార్యక్రమంలో కులపెద్దలు సదర్ బాబుసాహెబ్,కమిటీ సభ్యులు అధ్యక్షుడు అంకుశావళి,కోశాధికారి యూసూఫ్,రఫి,దర్గాకమిటీ అధ్యక్షుడు ఎండి ఫరీఫ్,ఎండి సద్దాంహుస్సేన్,ఖాదర్,సలీమలిక్,ఎండి షమీమ్,సత్తార్ పాల్గొన్నారు.

### గూడూరులో

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల కేంద్రంలో రంజన్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. నెల రోజుల పాటు క్రమశిక్షణతో పాటించిన ఉపవాస దీక్షల అనంతరం ముస్లిం పోదరులు ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన ముస్లీం సోదరులు గూడూరు మండలం కేంద్రంలోని పాఖాల వాగు వద్ద ఉన్నటువంటి ఈద్గాల్లో ముస్లిం సోదరులతో శనివారం కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గోన్నారు.ఈసందర్భంగా దువాప్రార్థనలో బాగంగా మత గురువు మాట్లాడుతూ మనిషి తన జీవితంలో ఎవర్ని మోసం చేయకుండా నిజాయితీగా బ్రతకాలని భారతదేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి కోరారు. ఓకరినోకరు ఆలింగణం చేసుకోని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థన కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ టెంట్ వేయించి ఈద్గా పరిసరాలను శుభ్రం చేయించడానికి ముస్లిం సోదరులకు అనేక రకాలుగా సహాయ సహకారులు అందిస్తున్నందుకు మండల ముస్లిం కమిటి తరపున కొమ్మాలుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముస్లిం మండల కమిటి అధ్యక్షుడు అంజు కొశాధికారి మహమ్మద్ రహీం సతీం రహీంపాష మాజీ జెడ్పిటీసి ఖాసీం మండల ముస్లిం ప్రజలు పాల్గోన్నారు.

## నరసింహస్వామి దర్శించుకున్న జిల్లా జడ్జి

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం ఈ ఆలయానికి శనివారం ములుగు జిల్లా ప్రిన్సిపాల్ డిస్టిక్ జడ్జి సూర్య చంద్ర కళ బంధువులతో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల దర్శనానికి రాగ ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి రెవెల్లి మహేష్ స్వాగతం పలుకగా ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ హేమాచలుని దర్శనం కల్పించి వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత చింతామణి జలపాతం మహిమలు వివరించి, వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రలు, ములుగు జిల్లా ప్రిన్సిపాల్ డిస్టిక్ జడ్జి సూర్య చంద్రకళ కు అందచేసారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఈ నెల 23న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.హామీల అమలులో ఆలస్యం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోందని పేర్కొన్నారు.జిల్లా నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని .రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, యువతకు స్కూటీలు, ఉద్యోగ అవకాశాలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి బావిలో పడి మృతి

**ప్రజాపక్షం/దుబ్బాక :** మతిస్థిమితం లేని వ్యక్తి బావిలో పడి మృతి చెందిన సంఘటన దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మున్సిపాలిటీ మల్లాయ్యపల్లికి చెందిన కోతుల స్వామి(35) గత కొన్ని సంవత్సరాలుగా మతి స్థిమితం సరిగా లేక బాధ పడుతున్నారు. శనివారం చెల్లాపూర్ గ్రామ శివారులోని ఓ బావిలో స్వామి శవమై తేలాడు. సమాచారం తెలుసుకున్న కుటుంభీకులు మృతదేహాన్ని పరిశీలించి స్వామిగా గుర్తించారు. స్వామి మృతదేహాన్ని దుబ్బాక పోలీసులు కేన్ సహాయంతో బావిలో నుంచి బయటకు తీశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్, ప్రజ్ఞాపూర్ లోని ఈద్గాల వద్ద ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే రంజాన్ మన జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని, ప్రేమ, శాంతి, సంపదలతో సంతోంష కలిగించాలని, రంజాన్ నింపే స్ఫూర్తి నిరంతరం ఉండాలని, సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఈద్ ముబారక్, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియోద్దీన్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నేతలు గంగి రవి, నర్సింగరావు, సురేష్, మురళి, శ్రీధర్, రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బందోబస్తు



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి వ్యాప్తంగా ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, జిల్లా వ్యాప్తంగా ప్రశాంతగా రంజాన్ ప్రార్థనలు ముగిసినట్లు తెలిపి ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద పార్థనలకూ వచ్చే వారికి ఏలాంటి అసౌకర్యాం కలగకుండా ప్రత్యేక బందోబస్ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా సుఖసంతోషాలతో శాంతియుత వాతావరణంలో పండుగను జ రుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంగారెడ్డి ఈద్గా వద్ద బందోబస్తు లో సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు. రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమా ర్ , విమెన్ పిఎస్ ఇన్స్పెపెక్టర్ మహేష్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, ఎస్ఐలు క్విక్ రియాక్షణ్ టీమ్స్ పాల్గొన్నారు.

# శ్రమ మాది శిలాఫలకం రేవంత్ రెడ్డిది

**ప్రజాపక్షం/సిద్దిపేట :** నేడు సిద్దిపేట ప్రారంభించే కార్యక్రమాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చే సి, నిధులు కేటాయించి, నిర్మాణాలు పూర్తి చేసినవేనని మా జీ మంత్రి ఎంఎల్ఏ తన్నీరు హరీష్ రావు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా పర్యాటన నేపథ్యంలో శనివారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సిద్దిపేట నియోజకవర్గానికి కొత్తగా మంజూరైనా కార్యక్రమం ఒక్కటి లేదని నేడు సిద్దిపేటలో ప్రారంభించే కార్యక్రమాలన్ని బీఆర్ఎస్ హయంలో మంజూరు చేసి నిర్మించినవేనని అన్నారు.నేడు 300 కోట్లతో నర్మేట్టలో ప్రారంభించబోతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ గత బీఆర్ఎస్ ఘనతే అని దేశంలోనే అత్యుత్తమ టెక్నాలజీతో ఫ్యాక్టరీ రావడానికి రిఫైనరీ పెట్టడానికి మేమే నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఆరోగ్య శాఖ మంత్రిగా నాడు నేను మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేసిన భవనాలకు ముఖ్యమంత్రి నేడు రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని అన్నారు.దేవాలయాలు,విద్యాలయాలతో పాటు 78 కోట్లతో 30 ఎకరాల స్థలంలో జిల్లా జైలును నిర్మాంచింది కూడా మేమేనని అన్నారు.ముఖ్యమంత్రి అయ్యాకా సిద్దిపేట అబివృద్ధిపై రాజకీయ కక్షతో ఏకంగా రూ.1070 కోట్ల అభివృద్ధి పనులను రేవంత్ రెడ్డి రద్దు చేశారని అన్నారు.కేవలం రాజకీయ కక్షతో రద్దు చేసిన పనులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

# అధిక ఫీజుల వసూలపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



**ప్రజాఫక్షం/రాంచంద్రపురం :** అమీన్ పూర్ పరిధిలోని బీరం గూడ డివిజన్ లోని రెయిన్బో స్కూల్ లో అర్ధాంతరంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ శనివారం ఉదయం విద్యార్థుల తల్లిదండ్రులు వందలాది మంది మూకుమ్మడిగా అందోళనకు దిగారు. ఈ సందర్భంగ తల్లిదండ్రులు మాట్లాడుతూ ఏలాంటి సమాచారం ఇవ్వకుండా స్పోర్ట్స్ యూనిఫార్మ్స్ తో పాటు ఎక్స్ ట్రా మెటీరియల్ పేరుతో రెయిన్బో స్కూల్ యాజమాన్యం ఎప్పటికప్పుడు అధిక ఫీజులు ఇష్టాను సారం వసూలు చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అందుకు స్కూల్ యాజమాన్యం పై శాంతయుత నిరసనకు దిగామన్నారు. ఉదయం నుంచి మద్యాహ్నం వరకు శాంతియుతంగా అందోళన చేసినప్పటికి యాజమాన్యం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. రెయిన్బో స్కూల్ చైర్మన్ వచ్చి ఫీజులు వసూల్ పై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ పిల్లలకి ఇవ్వాల్సిన బుక్స్ ఒకరికి పదిహేను వేల చొప్పున వసూలు చేయడం ఏంటని అవే బుక్స్ బయట మార్కెట్లో కేవలం ఐదువేల రూపాయాల లోపు వస్తాయని అన్నారు. అంతే కాకుండా ఇతరత్ర మెటిరియల్ పేరు మీద వేలాది రూపాయల డబ్బులు వసూలు చేస్తున్నారని మండి పడ్డారు. దిగివచ్చిన యాజమాన్యం ఆదివారం ఉదయం పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతామని వివరణ ఇచ్చారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి...?

### బిసిల సంక్షేమం, అభ్యున్నతిని అడ్డుకుంటున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** కాంగ్రెస్ బిసిలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ ప్రశ్నించారు. శనివారం గజ్వేల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అతీగతి లేకపోగా, ప్రతి బడ్జెట్లోనూ బిసిలకు రూ 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మోసం చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత కాంగ్రెస్ బిసిల సంక్షేమం, సాధికారతను నిర్లక్ష్యం చేస్తుండగా, అమలు చేస్తున్న పథకాల్లో సైతం బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఇవ్వాల్సిన కాంగ్రెస్ సర్కార్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండగా, అద్దె భవనాల్లో కొనసాగుతున్న బిసి కళాశాలలు, గురుకులాలకు నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. బడుగు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్న కాంగ్రెస్ బిసి కార్పొరేషన్లకు కూడా నిధులు కేటాయించలేదని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బిసి విద్యార్థులు, చేతి, కులవృత్తులకు ప్రోత్సాహం కల్పిస్తూ నిధులు ఇవ్వాలని, అంతేకాకుండా ఇప్పటి వరకు బీసీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థుల ఉన్నత చదువులను అడ్డుకోవాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, సమాజంలో వెనుకబడిన అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని, లేని పక్షంలో చైతన్యం చేస్తూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వివరించారు.

# నర్సాపూర్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు పలువురు నేతలు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా 40 రోజుల** పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన అనంతరం శనివారం రంజాన్ పండగ వేడుకలను నర్సాపూర్ లో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నూతన వస్త్రలు ధరించి పట్టణ సమీపంలోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అయితే ఈద్గా వద్దకు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మిరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, పలుగురు కౌన్సిలర్లు తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేరువేరుగా ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ పండుగ రోజు ముస్లిం సోదరులను ఎమ్మెల్యే : చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** రంజాన్ పండుగ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ముస్లిం సోదరుల ఇంటికి స్వయంగా వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. ఈసందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగం ,సహనం, దాన దర్మాల ,గొప్పతనాన్ని ప్రతిభింబిస్తుందని తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా మనసును పవిత్రం చేసుకుని సమాజంలో ఐక్యత సోదరభావం పెంపొందించుకోవడం ఏంతో అవసరమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్దలు, ఎమ్మెల్యేను కండువా హిజార్తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, చింతసాయినాథ్, గోవర్ధన్ నాయక్, శ్రీదర్రెడ్డి, నాగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులు, యువకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి నియోజకవర్గ ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ఆ ద్యాత్మిక సాదనతో కూడిన రంజాన్ పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్థం, సోదరభావాన్ని పెంపొదిస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనలో సేవాభావా న్ని ,పరస్పర సహకారాన్ని పెంపొందిచే పవిత్రమైన కాలమని, ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రే మతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చా రు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని నింపాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సంగారెడ్డి ప్రజలందరికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.

## ఈద్గా వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ (ఈద్ఉల్ఫితర్) పండుగ మండల పరిధిలో పలు గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం రంజాన్ పురస్కరించుకుని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుపుకొని, ఈద్గాల వద్ద ఉదయమే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేసి అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రత్యేక దువా చేశారు.

## కాంగ్రెస్ అభివృద్ధికి నిదర్శనం: ఇందిరమ్మ ఇల్లు

**ప్రజాపక్షం/కమలాపూర్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని, దాంట్లో భాగంగా శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి నిధులు కేటాయించామని, ఈ నిధుల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరిన్ని ఇళ్ళు కేటాయిస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం కమలాపూర్ మండల పరిధీలోని భీంపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిధిగా ప్రణవ్ హజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళ ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నామని, దీని ద్వారా లబ్ధిదారులకు సొంతింటి కలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఏప్రిల్, మే నెలలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ళు కేటాస్తున్నామని అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన వారికి విడతలుగా ఇళ్ళను కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంపల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్, వార్డు సభ్యులు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, నాయకులు మౌటం కుమారస్వామి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, సమ్మక్క సారలమ్మ జాతర కమిటి చైర్మన్ చేరాల రోహిత్, డైరెక్టర్లు బిక్షపతి, పార్టీ సీనియర్ నాయకులు కుమారస్వామి, రవి, గణేష్, తిరుపతి, పుల్ల శోభన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్మలు శ్రీకాంత్, ఆసిఫ్, గాలిబ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి కృషి

### తెల్లాపూర్‌లో ఈద్‌కా తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం :** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మునిసిపల్ పరిధిలోని మే ఫేయర్ సమీపంలోని దర్గాలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ సోదరులకు ఈద్‌కా తోఫాలను ఆయన పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మైనార్టీలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నిరుపేద మైనార్టీలను ఆదుకోవడంతో పాటు ఈద్గాలు ,మసీదులు, ఆశిర్‌ఖానాలు,నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోను అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, బాబ్జి, నాగరాజు, శ్రీశైలం, శ్రీపాల్‌రెడ్డి శ్రీకాంత్ మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

**పటాన్‌చెరు :** ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం సందర్భంగా పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్‌చెరు పట్టణంలోని వివిధ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనలో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు, సీనియర్ నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డి కుమారుడు, గూడెం విక్రమ్‌రెడ్డి లు పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సరుకులు పంపిణీ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గ్రామసర్పంచ్ బుర్ర మురళీగౌడ్ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు, సేఫ్టీ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గ్రామంలో అనేక సేవలు అందిస్తున్నారని, వారి సేవలు అభినందనీయం అన్నారు. గ్రామం పరిశుభ్రతకు వారు చేస్తున్న కృషి చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నగేష్, ఉపసర్పంచ్ గొల్ల స్వామి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, గొల్ల భిక్షపతి, పిల్లి మధు, తలారి హనుమంతు, గుర్రాల కుమార్, గాండ్ల ఆంజనేయులు, బొమ్మిడాల ప్రభు, పిల్లి వెంకటయ్య, గుర్రాల బాలేష్, పెద్దపులి సతీష్, కమ్మరి రాము, కమ్మరి మదుసుదన్, యువకులు ఉన్నారు.

## జిల్లా కార్యదర్శి పదవి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన రామా గౌడ్ చక్కని అవకాశం దక్కింది కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి ధ్యేయంగా పని చేస్తూ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సన్నిహితులుగా ఉండి పార్టీకి ఎన్నో సంవత్సరాల నుంచి సేవలు చేస్తూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. రామా గౌడ్ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలం లోని కాంగ్రెస్ పార్టీ కి చేస్తున్నట్టు అభివృద్ధి కార్యక్రమాలను అమలులో చేసుకొని పార్టీ గుర్తించి వారికి పదవి ఇవ్వడం అన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్ :** తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామిని జిల్లా సెషన్స్ జడ్జి కె. ప్రభాకర్ రావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట మండలంలో రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ వేడుకలు ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ముగిసాయి. ఈద్ పర్వదినాన్ని అనందోత్సవాలతో జరుపుకున్నారు. పట్టణంలోని ప్రదాన మసీదుల వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. పోలీసులు కూడా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించింది. ఈసందర్భంగా మునిసిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి జీవించడం భారతదేశ సాంప్రదాయమని ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చింతల స్వామి, దేవుని రంజిత్‌తో పాటు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో చిట్కుల్‌లో రామ మందిర నిర్మాణం



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** ధర్మరక్షణే ధ్యేయంగా భక్తి భావంతో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్ శ్రీరాముని ఆలయనిర్మాణాన్ని చేపట్టారు. తన సొంత నిధులతో ఇస్నాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎస్ కాలనీలో శ్రీరామచంద్రస్వామ దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దేవాలయ విగ్రహ పతిష్టా మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కల్యాణార్థం ఆయన చేపట్టిన ఈ శ్రీరామచంద్ర విగ్రహ ప్రతిస్థాపన మహోత్సవ వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా సాగింది. మొదటి రోజైన శనివారం నీలం మదు దంపతుల ఆద్వర్యంలో ఉదయం 8.00 గంటలకు గోపూజ, మందిర ముఖ మండపంలో గణపతి పూజ పుణ్యాహవాచము నిర్వహించి భక్తుల సమక్షంలో దీక్షాదారణ, రక్షాబందన ,యాగశాల సంస్కారము వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఆఖండ దీపస్థాపన ,వాస్తు మండపారాదనలతో ఆలయ ప్రాంగణం ముచ్చట గొలిపింది. సాయంత్రం వేళ ప్రతిస్టా మూర్తులకు పంచ వింశతి (25) కలశస్వపనం (బింబు శుద్ధి, నిర్వహించారు. అనంతరం మూర్తులకు దీక్షాదారణ ,అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట యాగ మండప దేవతా వాహనములు జరిపారు. వాస్తు నవగ్రహ క్షేత్రపాల దేవతలకు హోమాలు, నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో చిట్కుల్ గ్రామంతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధికి సన్మానం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమకమవడంతో శనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రా గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్‌లు బండారి గంగాధర్‌ను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామగ్రామాన తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు కృషి చేసిన నాయకులకు అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## సిద్దిపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేటలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముస్లిం సోదర,సోదరీమనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.కులమతాలకు అతీతంగా పండుగలను సోదర భావంతో కలిసి మెలసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదని అన్నారు. అల్లా దయతో రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## నిరాశపరిచిన బడ్జెట్

### సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్

**ప్రజాపక్షం/బెజ్జంకి :** అంసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ రైతులకు,కార్మికులకు,నిరుద్యోగులకు తీవ్ర నిరాశకు గురిచేసిందని సిపిఎం మండల కార్యదరన్శి తిప్పారపు శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా రైతాంగానికి గత ప్రభుత్వం రూ.24 వేల కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం తగ్గించారని రైతు భరోసా కోసం రూ.25 వేల కోట్లు అవసరం ఉంటే రూ.18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించారని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ కార్మిక వర్గానికి మరోసారి నిరాశకు గురి చేసిందని అన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### పిసిసి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జయప్రకాశ్‌రెడ్డి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా పిసిసి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు జయప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర ఉపవాస దీక్షలు మీ జీవితాల్లో శాంతి , సుఖం, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటూ రంజాన్ ముబారక్ తెలిపారు.

## మిషన్ భగీరథ నీరు వృథా

### వారం రోజులు అవుతున్నా పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/రేగోడు :** మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని గత 20 రోజులుగా బీసీ హాస్టల్ సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడంతో మురికి గుంతలుగా ఏర్పడి నీరు ఆగడంతో పశువులు కుక్కలు పందులు తాగడంతో నీరు కలుషితం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పటాన్ చెరు మండల ఇంచార్జీ మాజీ జెడ్పిటిసి మెంబర్ గడీల శ్రీకాంత్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన న్యూటౌన్ కాలనీ డిఎస్ కాలనీలోని మైనారిటీ కుటుంబాలను వారి నివాసాల్లో కలిసారు. బిఆర్‌ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇస్నాపూర్ మునిసిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డితో కలిసి మాట్లాడారు. రంజాన్ ఐక్యత సోదరభావం పెంపొందిస్తుందని అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలో రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన తర్వాత మైనారిటీ సోదరులతో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మైనార్టీ కుటుంబాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుందన్నారు. స్థానికులు ఈ చర్యను స్వాగతించి భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు జరగాలని కోరారు.